**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 24.07.2018.**

# <u>విజయవాడ పోలీసుల అమ్ముల పొదిలో మరొక సాంకేతిక అస్త్రం</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోకి నూతనంగా ఫాల్కాన్ వాహనం వచ్చి చేరింది. ఇది ఒక మినీ కమాండ్ కంట్రోల్ రూమ్. దీన్ని ఒక ప్రదేశంలో పెట్టి చుట్టూ ఎంత దూరంలో అయినా జరిగే కార్యకలాపాలను ఈ వాహనం చుట్టు అమర్చిన 10 కెమెరాల ద్వారా ఏమి జరుగుతుందో తెలుసుకుని ఆ సమాచారాన్ని సిటీ కమాండ్ కంట్రోల్‌కు, సిటీ కంట్రోల్ రూమ్‌కు మరియు ఉన్నతాదికారులకు నిమషాలలో చేరవేస్తుంది.

ఈ వాహనానికి చుట్టూ అమర్చబడి ఉన్న 10 కెమెరాల ద్వారా ఈ వాహనంలో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం అదారంగా ముద్దాయిలను పసిగట్టడం, సంఘ విద్రోహక శక్తుల కదలికలను పసికట్టడం వంటివి దీని ద్వారా చేయవచ్చును.

ఫాల్కాన్ వాహనంలోని కెమెరాలు కాకుండా ఆ వాహనానికి దగ్గరలో ఉన్నటు వంటి కెమెరాలను ఐ.పి అడ్రస్సుల ద్వారా సుమారు 200 వరకు కెమెరాలను తీసుకుని ఆ వాహనంలో లైవ్‌లో చూడవచ్చును.

ఈ రోజు జరిగిన బంద్ కార్యక్రమంలో మొట్టమొదటి సారిగా విజయవాడ నగరంలో ఉపయోగించి ఆందోళనకారుల ఉనికిని కదలికలను పసిగట్టి సమాచారాన్ని అందించడం ద్వారా ముందుగా తెలుసుకొని నియంత్రించడం జరిగింది. ఇది విజయవాడ నగర పోలీసులకు గర్వకారణం.

---xx---